# సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- ప్రజలకు మంచిచేస్తున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాలి
- బీఆర్ఎస్ కార్యకర్తలతోపాటు ఎల్ఐసీ ఏజెంట్లు ప్రజలను చైతన్యం చేయాలి
- హుస్నాబాద్‌లో ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం భవన నిర్మాణానికి కృషి చేస్తా
- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- హుస్నాబాద్ బీఆర్ఎస్ కార్యాలయంలో ఎల్ఐసీ ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనం


హుస్నాబాద్‌లో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్

హుస్నాబాద్, అక్టోబర్ 6: ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, పట్టణాలతోపాటు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధిని ప్రజలకు వివరించడంలో బీఆర్ఎస్ కార్యకర్తలతోపాటు ఎల్ఐసీ ఏజెంట్లు ముందుండి పనిచేయాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. ప్రజలకు మంచిచేస్తున్న ప్రభుత్వాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలు, మేధావులపై ఉందన్నా రు. శుక్రవారం హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో హుస్నాబాద్ పరిధిలోని ఎల్ఐసీ ఏజెంట్ల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తున్నదన్నారు. పల్లెలు, పట్టణాలు అనే తేడాలేకుండా అభివృద్ధి చేస్తున్నదని చెప్పారు. అన్ని కుల సంఘాలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణం చేయడంతో వారిలో ఐకమత్యాన్ని పెంచుతున్న ఘనత సీఎం కేసీఆర్‌కే చెందుతుందన్నారు. ఎల్ఐసీ ఏజెంట్లకు ప్రజలతో విడదీయరాని అనుబంధం ఉంటుందని, నిత్యం ప్రజలతోనే ఉంటారు కాబట్టి ఏజెంట్లపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉంటుందన్నారు. ఏజెంట్ల సంఘం భవనానికి ఎంత ఖర్చయినా నిధులు కేటాయించి పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. మూడోసారి సీఎంగా కేసీఆర్‌ను, హుస్నాబాద్‌లో మూడోసారి గులాబీ జెండా రెపరెపలాడేలా చేయడంలో ఎల్ఐసీ ఏజెంట్లు భాగస్వాములు కావాలని కోరారు. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే మరింత అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. అనంతరం ఏజెంట్లు ఎమ్మెల్యే సతీశ్‌కుమార్‌ను సన్మానించారు. సీనియర్ ఎల్ఐసీ ఏజెంట్లను ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకట్, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనితాశ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి, లియాఫీ ఆలిండియా పొలిటికల్ చైర్మన్ బోయినపల్లి ప్రభాకర్‌రావు, ఏజెంట్ల సంఘం డివిజన్ కోశాధికారి గంధం వెంకన్న, హుస్నాబాద్ సంఘం అధ్యక్షుడు పోల్సాని బాపురావు, కార్యదర్శి వేముల వీరస్వామి, కోశాధికారి కొమురెల్లి, దూడం నాగభూషణం, ప్రేమ్‌కుమార్, బాషవేని రాజయ్య, గట్టు రాములు, వెల్ది శ్రీనివాసరావు, కడారి రమేశ్, పత్తెం రమేశ్, అన్నాడి మల్లారెడ్డి, బాలకొంరయ్య, కర్ర దామోదర్, నర్సింహారెడ్డి, గుండా సంపత్‌రెడ్డి, గీకురు సంపత్, బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు బీఆర్ఎస్ అండ


మర్కూక్ జిల్లా పరిషత్ పాఠశాలలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

**ఎమ్మెల్సీ యాదవరెడ్డి**

మర్కూక్, అక్టోబర్ 6: దేశంలో విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించే ఒకేఒక రాష్ట్రం తెలంగాణ అని, ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టడం హర్షణీయం అని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని మర్కూక్ మండల కేంద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం అల్పాహార పథకాన్ని గజ్వేల్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ మంగమ్మరాంచంద్రం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, మర్కూక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్, మండల విద్యాధికారి ఉదయ్‌భాస్కర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తెస్తుందని చెప్పారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అన్ని పథకాలు అద్భుతంగా ఉన్నాయన్నారు. సీఎం కేసీఆర్ ఒక పథకం అమలు చేసే ముందు ప్రజాకోణంలో ఆలోచిస్తారని అవి విజయవంతం అవుతాయని, సామాజిక మార్పుకు కారణమవుతున్నాయని, దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పుడు కేసీఆర్ బ్రేక్ ఫాస్ట్ కేవలం విద్యార్థుల కడుపునింపే కార్యక్రమం మాత్రమే కాదు, పాఠశాలలో డ్రాపౌట్ తగ్గించి బడిబాట పట్టించి విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పు తెచ్చే పథకమని తెలిపారు. 9, 10 తరగతుల విద్యార్థులకు దేశంలో తెలంంగాణ ప్రభుత్వమే భోజనం అందిస్తున్నదని తెలిపారు. వెయ్యి రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్న ఏకైక రాష్ట్రం తెలంగాణనే అని వివరించారు. ఆడపిల్లల కోసం ప్రత్యేక విద్యాలయాలు ప్రారంభించారని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహార పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వానికి విద్య, వైద్యం రెండు కండ్లు లాంటివని ఆయన పేర్కొన్నారు. మన–ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. ఎంఈఓలు, అధికారులు, టీచర్ శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల శారీరక ఎదుగుదలకు

# సీఎం అల్పాహార పథకం దోహదం


విద్యార్థులకు అల్పాహారం తినిపిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు

సిద్దిపేట,అక్టోబర్ 6: విద్యార్థుల్లో పోషకాహార లోపం నివారణకు ముఖ్యమంత్రి అల్పాహార పథకం ఎంతో దోహదం చేస్తుందని జడ్పీ చైర్‌పర్సన్ రోజా రాధాకృష్ణ శర్మ అన్నారు. శుక్రవారం సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్‌లతో కలసి ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రారంభించారు. మెనూ ప్రకారం మొదటి రోజున ఉప్మా, సేమియా, స్వీట్‌ను విద్యార్థులకు అందించారు. పాఠశాలలోని సుమారు 800మంది విద్యార్థులకు అల్పాహారం అందించి వారితో కలిసి తిన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో విద్యార్థులకు అల్పాహారం అందించే ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. సీఎం అల్పాహార పథకం ఉదయం విద్యార్థుల కడుపు నింపుతుందన్నారు. ఈ పథకం ప్రవేశపెట్టడం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం కూడా పెరుగుతుందన్నారు. ఈ పథకంతో పిల్లల్లో పోషకాలు సక్రమంగా అందుతాయన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి, వారి పెరుగుదలకు దోహదపడుతుందన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు సహకారంతో పాఠశాలను సిద్దిపేట పట్టణానికే వన్నె తెచ్చే విధంగా నిర్మించుకున్నామని చెప్పారు. విద్యార్థులు చక్కగా చుదువుకొని పాఠశాలకు, మంత్రి హరీశ్‌రావుకు మంతి పేరు తీసుకురావాలని సూచించారు. పాఠశాల పరిసరాలను ఎళ్లప్పుడూ పరిశుభ్రంగా ఉండే విధంగా చూసుకోవాలని ఉపాధ్యాయులు, విద్యార్థులను కోరారు. రాష్ట్రస్థాయి ఖోఖోలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అభినయశ్రీ, రేణుకకు బహుమతులతో అభినందించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమాఎల్లం, మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు, రాజు, ఉపాధ్యాయ బృందం, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం

- అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్
- దుబ్బాకలో ముఖ్యమత్రి అల్పాహార పథకం ప్రారంభం

దుబ్బాక టౌన్, అక్టోబర్ 6: ప్రభుత్వ పాఠశాల ల్లోని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అల్పాహారాన్ని అందించాలని నిర్ణయించిందని అదనపు కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శుక్రవారం దుబ్బాకలోని బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అల్పాహార పథకాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితాభూంరెడ్డి, ఎంపీపీ కొత్త పుష్పలతాకిషన్‌రెడ్డిలతో కలిసి విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి అల్పాహారాన్ని తీసుకున్నారు. అనంతరం గరిమా అగర్వాల్ మాట్లాడుతూ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మధ్యాహ్న భోజనంతో ఆకలి తీరుస్తుండగా, ఇక నుంచి ఉదయం పూట అల్పాహారాన్ని అందించాలని నిర్ణయించిందన్నారు. ఇంటి నుంచి ప్రభుత్వ బడికి వెళ్లే విద్యార్థులు చాలామంది ఉదయం పూట తినకుండానే వెళ్తున్నారని, సరైన భోజనం లేక చదువు మీద శ్రద్ధ వహించడంలేదని గ్రహించిన సీఎం కేసీఆర్ ప్రతి విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారాన్ని అందించే పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. ఈ అల్పాహారంతో విద్యార్థి చదువుపై శ్రద్ధ వహిస్తారని చెప్పారు. ఉదయం పూట అల్పాహారం చేయగానే మూడు గంటలపాటు పాఠాలు నేర్చుకొని మధ్యాహ్న భోజనం చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రభుదాస్, ఎంపీడీవో భాస్కరశర్మ, కమిషనర్ గణేశ్‌రెడ్డి, కౌన్సిలర్ దేవుని లలిత, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


దుబ్బాక టౌన్: విద్యార్థులకు అల్పాహారం అందజేస్తున్న అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్, చైర్‌పర్సన్ వనిత, ఎంపీపీ పుష్పలత

# సీఎం కేసీఆర్ కృషితో అభివృద్ధి పరుగులు


దాతర్‌పల్లిలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్, అక్టోబర్ 6: తెలంగాణ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత లభించిందని, సీఎం కేసీఆర్ కృషి ఫలితంగా గ్రామాలకు కొత్త కళ సంతరించుకున్నదని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రా రంభోత్సవాలు, శంకుస్థాపనలు, సీఎం కేసీఆర్ కిట్లు, బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి 10వేల ఇండ్లను మంజూరు చేశారని ప్రతి గ్రామంలో గృహలక్ష్మి పథకం ప్రొసీడింగ్ పత్రాలను అందజేయడంతో లబ్ధిదారులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గజ్వేల్ ప్రజలపై కేసీఆర్‌కు ఎప్పటికీ ప్రత్యేక అభిమానం ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో కులసంఘాల భవన నిర్మాణాలు చేపట్టామని చెప్పారు. గ్రామాల్లో సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు సహకారంలో సీసీ రోడ్ల నిర్మాణాలు, కొత్త గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మహిళా భవనాలు, బస్టాండ్లు, మిషన్ కాకతీయతో చెరువుల మరమ్మతులు, మిషన్ భగీరథతో ఇంటింటికీ మంచి నీళ్ల పంపిణీ, అర్హులైన ప్రతిఒక్కరికీ పింఛన్లు, రైతుబీమా, రైతు బంధు వంటి పథకాలను అమలుచేసి దేశంలోనే తెలంగాణను నంబర్‌వన్‌గా నిలబెట్టిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఉచితంగా పంపిణీ చేసిన సీఎం క్రీడా సామగ్రితో యువకులు క్రీడల్లో రాణించాలన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు కృషితో నేడు గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీపీ దాసరి అమరావతి, జడ్పీటీసీ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, పీఏసీఎస్ వెంకటేశంగౌడ్, వైస్‌ఎంపీపీ కృష్ణ, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు చంద్రమోహన్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మధు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15–22 వేలు. ఏజెంట్లకు 5000/– కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380

★ Wanted Civil Engineer (Narayankhed Project) Mechanical Engineer (Sadsivpet, Factory) Mobile: 9346349908. Mail: expeeengineeringhr@gmail.com
NT-318387

**CHANGE OF NAME**

★ I, Naveen Reddy Palamakula S/o. Dharmendra Reddy Palamakula, R/o. 3-103, Singatam (V), Gajwel (M), Siddipet, TS. Changed My Name As Thatikonda Naveen Reddy S/o. Thatikonda Sanjeeva Reddy.
NT-318140